విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, మార్చి 2023

ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడండి

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర అనంతపురం అర్బన్.: ప్రజా వ్యతిరేక పాలనకు స్వస్తి పలకాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు ఉపాధ్యాయులు, పట్ట భద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి టీడీపీ అభ్యర్థికి రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఎమ్మెల్సీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ అర్బన్ నియోజక వర్గం కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, టీడీపీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి తో కలసి జగదీష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ముందుగా పిడిఎఫ్ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని మద్దతు ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం వైసీపీ నియంత పాలనకు వ్యతిరేకంగా ఉమ్మడి కార్యా చరణతో సీఎం జగన్ మెడలు వంచేందుకు ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత చంద్రబాబు ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్,



సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రమణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు,సీపీఎం నాయకులు నల్లప్ప,రాజా మోహన్ పాల్గొన్నారు.

మేధావులు విజ్ఞతతో ఓటు వేయండి

విశాలాంధ్ర- రాయదుర్గం,రూరల్: విద్యావంతులు, మేధావులైన పట్టభద్రులను కూడా ప్రలోభాలకు గురి చేసే హీన సంస్కృతికి ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీ తెరలేపిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీ నాయకులు యథేచ్ఛగా డబ్బులు పంచుతున్నారని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. దొంగ సర్టిఫికెట్లతో వైసీపీ కార్యకర్తలను ఓటర్లుగా చేర్చుకున్న ఆపార్టీ నాయకులు రెండు రోజులుగా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో ఓటర్లకు డబ్బులిస్తున్నారన్నారు. శాసనమండలి వృథా అన్న జగన్ రెడ్డి ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలపడమే అనైతికమన్నారు. పైగా మండలిఎన్నికల్లో అక్రమంగా గెలవడానికి డబ్బు సంచులను వెదజల్లుతుండడాన్ని జగన్ దిగజారుడు రాజకీయానికి పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. నాలుగేళ్ళ జగన్ పాలన రాష్ట్రాన్ని ముప్పయ్యేళ్లు వెనక్కు తీసుకెళ్ళిందని కాలవ విమర్శించారు. దుష్ట పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించడానికి మేధావులు విజ్ఞతతో ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. సమకాలీన రాజకీయాలపై మంచి అవగాహన ఉండడంతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన భూమిరెడ్డి రామగోపాల రెడ్డి గెలుపు ప్రస్తుత తరుణంలో అత్యంత అవశ్యమని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులంతా భూమిరెడ్డికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కూడేరు: కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. ఆదివారం కూడేరులోని కాంగ్రెస్ కార్యాలయంలో నియోజవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగా గౌతం మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా అధ్యక్షుడు బండ్ల ప్రతాపరెడ్డి, పీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రామా నాయుడు. ఎస్సీ జిల్లా అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు వడ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షుడు నారాయణస్వామి యాదవ్, కూడేరు ,వజ్రకరూరు,ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ కేసుల నమోదు చేయడం సమంజసమేనా ?

విశాలాంధ్ర-తాడిపత్రి: రెండు రోజుల కిందట పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్బీఐ సెంటర్ లో ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఇండిపెండెంట్ అభ్యర్థి అనిల్ రెడ్డి డబ్బులు పంచుతున్నారని అక్రమ కేసు నమోదు చేయడం పోలీసులకు సమంజసమేనా అని డాక్టర్ చామల అనిల్ రెడ్డి సోషల్ మీడియాలో ఆదివారము ఒక ప్రకటనలో తన ఆవేదాన్ని వ్యక్తం చేశారు. వైసిపి అభ్యర్థి కర పత్రాలలో డబ్బులు పంపిణీ చేస్తే, పార్టీ ఫండ్ తెచ్చుకుని

విచ్చలవిడిగా డబ్బులు పంచుతూ ఉంటే ఒక్క కేసు లేదు. కానీ ఇండిపెండెంట్ అభ్యర్థి డాక్టర్ రూపాయి అనిల్ రెడ్డిపై కేసు నమోదు చేసి ఇబ్బంది పెట్టాలను కోవడం విడ్డూరం అన్నారు. ఏ రోజు ప్రైవేట్ టీచర్ల సంక్షేమాన్ని పట్టించుకోని ఓ అభ్యర్థి ఆ ప్రైవేట్ టీచర్ల ఓట్లతో అందలము ఎక్కాలని అనుకుంటే రూపాయి డాక్టర్ వచ్చి ఆ కంచుకోటని బద్దలు కొట్టి ప్రైవేట్ టీచర్ల అభిమానాన్ని పొందాడని ఈ కుట్రకు తెర లేపారని ఆయన ఆరోపించారు. ఇలాంటి కుట్రలో భాగస్వాములు కాకూడదని అధికారం కన్నా ప్రాణం విలువ చాన గొప్పదని ఎవరికోసం అయితే నిరాహార దీక్ష చేశాము ఆ ఉద్యోగుల్లో మీరు ఉన్నారని విజ్ఞులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇవన్నీ గమనించి తీర్పుని ఇవ్వాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో

రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు ఇందులో శిరిడి సాయిబాబా భక్తాదులు ఇతరులు కలిసి 51 మంది రక్తదానం ఇచ్చారు.సాయిబాబా సేవ మందిరం నందు సాయిబాబా సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయ ప్రెసిడెంట్ వెంకటేశులు ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఆర్డిటి డాక్టర్ అశోక్ ఆర్డిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది .. ఆలయ ప్రెసిడెంట్ వెంకటేశులు మాట్లాడుతూ తొలుత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఇలాగనే ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి వాన దాతలు అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తాదులే కాకుండా ఇతరులు కూడా పాల్గొనవచ్చని వారు సూచించారు . ఆర్డిటి సిబ్బంది ఆలయ కమిటీ సాయిబాబా భక్తాదులు ప్రకాష్ పని, నాగరాజు, పూజారి మల్లికార్జున ఓంకార్, కరెంటు నాగరాజు, వాలంటర్ జగన్, కామరాజు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్యంగా పనిచేద్దాం

అరాచక పాలనలో వైసీపీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.గోవిందు

విశాలాంధ్ర-గుంతకల్లు : టీడీపీ చంద్రబాబు నాయుడు సీపీఐ రామకృష్ణ ఆదేశాల మేరకు టీడీపీ, వామపక్షాలు కలిసి ఎన్నికల్లో పరస్పర సహకారం అందించుకోవటానికి ఆదివారం టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయంలో సిపిఐ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి టిడిపి నాయకులు పవన్ కుమార్ గౌడ్ ని కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజు భూమిరెడ్డి గోపాల్ రెడ్డి లను గెలిపించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరస్పరం సహకరించుకోవాలని అన్నారు. 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించి, టీడీపీ, పీడీఎఫ్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. టీడీపీ, సీపీఐ, వామపక్షాల అనుబంధ సంఘం పీడీఎఫ్ ఆద్వర్యంలో నిరుద్యోగ, ఉద్యోగ వ్యతిరేక వైసీపీ అభ్యర్థులను ఓడించి, రాష్ట్రాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు. వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతికి అడ్డుకట్ట వేసే అవకాశం ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా వచ్చిందని, ఈ ఎన్నికల్లో వైసీపీని ఓడించడమే ఏకైక లక్ష్యంగా అందరూ ఓటింగ్ తో బుద్ధిచెప్పాలన్నారు.టీచర్స్ ఎమ్మెల్సి అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి,పీడీఎఫ్

పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి పోతుల నాగరాజు కి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలన్నారు. టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి గోపాల్ రెడ్డికి రెండో ప్రాధాన్య ఓటు వేయాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థులకు ఏ రకమైన ఓటూ వేయరాదన్నారు. టీడీపీ నాయకులు, అభ్యర్థులు, ఓటర్లు దీనిని గమనించాలని తెలిపారు. అరాచక శక్తులకు బుద్ధి చెప్పి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్ ,సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్ ,సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్ ,సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ ,సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామంజినేయులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు కె.దేవేంద్ర , టిడిపి వాల్మీకి సాధికార జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి మస్తానప్ప,టిడిపి నాయకులు రాయల రామయ్య,నందీశ్వర్ ,పజులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు

ఉపాధ్యాయ స్థానాలకు సోమ వారం ఎన్నికలు జరుగుతు న్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తాసిల్దార్ రామాంజనేయ రెడ్డి తెలిపారు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇందులో రెండు గ్రాడ్యుయేట్లకు ఒకటి ఉపాధ్యాయులకు ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా పట్టభద్రులు 1715 మంది ఉపాధ్యాయులు 120 మంది వీరు ఓటు హక్కును వినియోగించుకో నున్నారు ఉదయం 8 నుండి సాయం కాలం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

బత్తలపల్లి : ఎమ్మెల్సీ పోలింగ్‌కు బత్తలపల్లిలో ఏర్పాటు చేశారు. పట్టుబద్దులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ సోమవారం ఉండడంతో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అధికారులు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా పట్టుభద్రులు 1159 మంది ఓటర్లు ఉండగా 54 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. రెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ యగేశ్వరిదేవి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారని ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లకు స్లిప్పులు పంపిణీ కార్యక్రమం కూడా పూర్తయినట్లు వివరించారు. నిష్పక్షపాతంగా ఓటర్లు పోలింగ్ బూతులకు రావాలని ఎక్కడైనా ఎవరైనా ఏ రాజకీయ పార్టీ నాయకులు ప్రలోభాలు పెట్టినా కూడా లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 144 సెక్షన్ విధించామని పోలింగ్ కేంద్రాల సమీపంలోరాజకీయ నాయకులు గుంపులుగా ఉండకుండా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలను స్థానిక ఎస్ఐ శ్రీహర్ష సిబ్బందితో వచ్చి పరిశీలించారు.

నల్లచెరువు రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగునున్న ఉపాధ్యాయ. పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికలలో బాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు 2 పోలింగ్ కేంద్రాలతో పాటు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. మండల వ్యాప్తంగా 742.పట్టబద్రులు. 32మంది ఉపాధ్యాయులు పోలింగ్‌లో పాల్గొనున్నారు.పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు గుర్తింపుకార్డు తీసుకురావాలని అధికారులు ఇచ్చే పెన్నుతోనే ఓటు వేయాలని. ఎన్నికల అధికారులు హనుమంతు శెట్టి.నాగరాజులు తెలిపారు.

ఆసుపత్రి ఉంది..కానీ వైద్యులు లేరు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర- తాడిపత్రి: పేదవాడు అనారోగ్య పాలవుతే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రభుత్వ వైద్యాన్ని అందుకుంటారు. అలాంటిది ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు లేకపోతే వారి కష్టాలు వర్ణనాతీతం. ఎందుకంటే పేదవారు తమకు వచ్చే ఆదాయంతో ప్రస్తుత సమయంలో ఆకాశాన్ని అంటుతున్న ధరలతో జీవనం గడపడానికి సరిపోతుంది. కానీ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వెచ్చించి వైద్యం అందుకునే పరిస్థితిలో లేరు. అలాంటి పరిస్థితి పట్టణంలోని శ్రీనివాసపురం,అంబేద్కర్ నగర్, టైలర్స్ కాలనీ లలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేక ఆయా ప్రాంతాలలోని పేద ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు కోట్లు విచ్చించి ప్రభుత్వ భవనాలు నిర్మించి వాటిలో వైద్య సిబ్బందిని నియమించి వారికి నెలనెలా జీతాలు ఇచ్చి వైద్యున్ని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని సంబంధిత ఉన్నతాధికారులను పలువురు పేద ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ అధికార, ప్రతిపక్ష, ప్రజా సంఘాల నాయకులారా నిత్యం తమ కాలనీలో తిరుగుతూ ఉంటారు. అలాంటిది ఒక్కసారైనా తమ పేదవారి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి

ఆసుపత్రిలో వైద్యులు ఉన్నారా లేరా మందులు ఉన్నాయా లేవా పరీక్ష కేంద్రాలు పని చేస్తున్నాయా లేదా అని తనిఖీలు చేయాలని పలువురు పేద ప్రజలు నాయకులను కోరుకుంటున్నారు.ఇప్పటికైనా ఆయా కేంద్రాలకు వైద్యులను నియమించాలని పేద ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఓటేయాలంటే గుర్తింపు కార్డు ఉండాల్సిందే

సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రాలో ఓటు వినియోగించుకోండి

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్రబ్యూరోఅనంతపురము: నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలంటే ఓటర్లు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు తీసుకుని సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని, సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. ఆదివారం జేఎన్టీయూలో ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16 రూట్లలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా పట్టభద్ర ఎమ్మెల్సీ పోలింగ్ కోసం 84 కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం 33 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 61 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలను అందుబాటులో ఉంచామన్నారు.పెద్ద సంఖ్యలో

ఉన్న గ్రాడ్యుయేట్ల ఓటర్ల పోలింగ్ నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు కంపార్ట్ మెంట్లలో ఏక కాలంలో ప్రాధాన్యతలు ఇచ్చే అవకాశం కల్పించామన్నారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ నేడు సాయంత్రం లోగా సంబంధిత పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని, రేపు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గాయత్రీ దేవి, ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పర్యాటక అధికారి నాగేశ్వర రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నగరాజరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: సత్యసాయి జిల్లా పెనుకొండ మండల పరిధిలోని రాంపురం పంచాయతీ పరిధిలో ఆదివారం సాయంత్రం కొత్తచెరువు నుండి పావుగడకు పశువుల ఎరువులు తరలిస్తున్న ఐచర్ వాహనము కే ఏ 11 సి 24 45 అని వాహనము ముందర చక్రము అరెస్ట్ కావడంతో అదుపుతప్పి వేప చెట్టును ఢీకొట్టడంతో డ్రైవర్ ఆనంద్ అక్కడికక్కడే

మృతి చెందాడు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి స్వగృహం నందు ఆదివారం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులందరికీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసారు ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని పార్టీని విజయవంతంగా నడిపిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ పరమేశ్వర కోటిరెడ్డి యోగేశ్వర్ రెడ్డి తిప్పేస్వామి ఫోటో బసవరాజు బొమ్మనహాళ్ నాగరాజ్ ప్రసాద్ రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు

గుమ్మఘట్ట: మండలంలోని పురుగుంట గ్రామంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సన్ని మండల నాయకులు ఘనంగా నిర్వహించారు .పార్టీ జెండాను ఆవిష్కరించి, అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులందరికీ శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసారు. జడ్పిటిసి మహేష్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ మంజునాథ మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని పార్టీని విజయవంతంగా నడిపిస్తున్న గౌరవనీయులు మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎంతోమందికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ పదవుల నుంచి బడుగు బలహీన వర్గాల మైనార్టీ వర్గాలను ఆదరించిన పార్టీగా గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు.

ఉరవకొండ: వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు మూలగిరి పల్లి ఓబన్న ఆవిష్కరించారు. అనంతరం పార్టీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర నాయకులు బసవరాజు కేక్ కట్ చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, వైయస్ జగన్ నాయకత్వంలో పార్టీ మహావృక్షంగా ఎదిగి అన్ని వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

డి.హీరేహాల్: మండల పరిధిలోని ఎంపిపి కార్యలయంలో ఎంపిపి పవిత్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, వైసిపి మండలం కన్వీనర్ ఎం, వన్నుర స్వామి,మండలం గ్రామ సచివాలయం కన్వీనర్ రాళ్ల తిమ్మరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నేటికి 13 ఏళ్లు. గతంలో ఎన్నడూ ఎరుగని, కనీ వినీ ఎరుగని మెజార్టీతో అధికారం సాధించిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి సీఎం జగన్ పై ప్రశంసలు కురిపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇవాల్టికి 12 వసంతాలు పూర్తి చేసుకుని 13వ ఏట అడుగెట్టింద నీ, 2009లో కాంగ్రెస్ నుంచి బయటికొచ్చిన వైఎస్ జగన్..కొద్దికాలానికి 2011 మార్చ్ 12వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పేరుతో కొత్త పార్టీ స్థాపించార నారు. మహానేత అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూ అదే బాటలో ముందుకెళ్లాలనే ధృఢ సంకల్పంతో జగన్ స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు 13 ఏళ్ల లక్ష్యాన్ని చేరుకోవడమే కాకుండా అంతకుమించి నాలుగు అడుగులు ముందుకు వేశారని తెలియజేశారు. ఇవాళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలు, ఎస్సీలు, మైనార్టీలు, ఓసీ నిరుపేదల పార్టీ, ఈ పార్టీ సామాజిక న్యాయానికి, మహిళ, విద్య, రాజకీయ, ఆర్థిక సాధికారతకు దేశంలోనే చుక్కాని, ఇది రైతన్నలు, పల్లెలు, నిరుపేదల్ని ప్రేమించే నాయకుడి పార్టీ. ఇది ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి 98.శాతం వాగ్దానాల్ని అమలు చేసిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ పార్టీ గ్రామ స్వరాజ్యం నుంచి జిల్లాల పునర్విభజన వరకూ పరిపాలనా సంస్కరణలు చేసిన నాయకుడి పార్టీ ప్రాంతాలకు సమన్యాయం కోసం వికేంద్రీకరణ సిద్ధాంతం ఆచరిస్తున్న పార్టీ తెలుగునాట మరో పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతున్న దార్శనికుడి పార్టీ మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి బళ్ళారి లింగప్ప, గ్రామ సర్పంచ్లు మల్లికార్జున, హను మంతరెడ్డి, రుద్రేష్, లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు సింగాడి జగదీశ్, గొల్ల సురేష్, తొండే వెంకటేశ్, ఖాసిం పిరా, శింగాడి మంజు,గవిసిద్ధ, తిమ్మరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉషశ్రీచరణ్‌ను భర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : ఎమ్మెల్సీ ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలవాలని అధికార పార్టీ అక్రమాలకు పాల్పడు తుందని ఆరోపిస్తూ సీపీఐ ఆందోళనకు దిగింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఆదివారం మంత్రి ఉషశ్రీ చరణ్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఒక్కో ఓటుకు రూ.1000 పంపిణీ చేస్తూ అడ్డంగా దొరికిపోయిందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ఆరోపించారు. మంత్రి ఉషశ్రీని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని గవర్నరును డిమాండ్ చేశారు. ఈ మేరకు కళ్యాణదుర్గంలో సీపీఐ నాయకులు రోడ్డుపై బైఠాయించి ముఖ్యమంత్రి డౌన్డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు సీపీఐ నాయకులను అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఓంకార్ బుడెన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హనుమంత, రాయుడు, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో వెలసిన గద్దెరాల మారెమ్మ బ్రహ్మ రథోత్సవం ఆదివారం భక్త జన సందోహం నడుమ వైభవంగా సాగింది.. పట్టణంలోని కథల వీధిలో వెలసిన గద్దెరాల మారెమ్మ దేవి అమ్మవారి మొక్కుబడిగా భక్తులు వెండి కవచాన్ని వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాన్ని రథం లోకి తీసుకువచ్చి అధిష్టింపజేశారు. అమ్మవారి విగ్రహానికి గజమాలతో విశే షంగా అలంకరణ చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు కౌన్సిలర్ వెంక టేష్, చిన్న మారెన్న ,లింగన్న ,మోతి ఆంజనేయులు, రుద్రాక్షల పెద్ద వెంక టేష్, పుల్లన్న, ఎల్లప్ప ,మహేష్ ,గిడ్డయ్య, రామలింగ మిటి సభ్యులు రథోత్సవ పూజ అనంతరం అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు గుంతకల్ ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి రథోత్సవంలో పాల్గొని దర్శించు కున్నారు. టూ టౌన్ సిఐ గణేష్ ఆధ్వర్యంలో పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర-పుట్టపర్తి : నేడు జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ తెలిపారు. ఆదివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబర్ 9154968576 కి ఓటర్లు కాల్ చేసి ఏ ఫిర్యాదులు ఉన్నా తెలియజేయవచ్చన్నారు. ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కంట్రోల్ రూమ్ ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 13వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుందని, ఓటర్లు కంట్రోల్ రూమ్ ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని మధుడి గ్రామానికి చెందిన లోకేష్ అనే విద్యార్థి శనివారం మధ్యాహ్నం

స్వర్ణముఖి నప్లై ఛానల్ లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన విషయం తెలిసిందే.ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప పది వేల రూపాయలు అందించగా తోటి ఉపాధ్యాయులు కూడా తమ వంతు సహాయం గా విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి మరింత ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంటి యజమాని గత రెండు సంవత్సరాల క్రితం కరోనాతో మృతి చెందడం కుమారుడు లోకేష్ కూడా ఈతకు వెళ్లి నీటిలో మునిగి మృత్యువాత పడడం తో ఆ కుటుంబం కోలుకోలేని స్థితి లో కొట్టుమిట్టడుతుంది.

ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలో సోమవారం జరగబోయే పట భద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లను మండల అధికారులు తాసిల్దార్ స్వర్ణలత సిబ్బందితో ఏర్పాట్లను పర్యవేక్షించారు మండల వ్యాప్తంగా పట్టభద్రుల ఓట్లు 1660 ఓట్లు ఉండగా ఉపాధ్యాయులకు 96 ఓట్లు నమోదు చేసుకున్నట్లు పట్టభద్రులకు రెండు బూతులు ఉపాధ్యాయులకు ఒక బూతు ఏర్పాటు చేసినట్లు పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడును పెనుకొండ మండలనికి జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రంగా ఏర్పాటు చేశామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రశాంత వాతావరణంలో ఓటు వేయడానికి సౌకర్యాలు కల్పిస్తున్నామని తహశీల్దార్ తెలిపారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని ఆర్ ఎల్ కొత్తూరు గ్రామ సమీపన పేకాట నడుస్తున్నట్లు ఎస్సై నాగ స్వామికి సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి ఉదయం 11 సమయంలో దాడి చేసి పేకాట ఆడిస్తున్న ఆర్గనైజర్ కొత్తూరు గ్రామం చెందిన కుంటి మారుతి సహా 11 మంది పేకాటరాయలను చేసుకుందామని వీడు వద్ద నుండి 58,140/-నగదు ఆరు మోటర్ బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగందని తెలియజేశారు

ఉచిత షుగర్ పరీక్షలకు విశేష స్పందన

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో స్పందన ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్ డాక్టర్ సోనియాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత షుగర్ పరీక్షలకు విశేష స్పందన రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది శ్రీలత, దేవకి ,తేజ, దిల్దార్ 120 మందికి షుగర్ పరీక్షలను నిర్వహించడం జరిగింది. అనంతరం షుగర్ శోకిన వారికి తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి కూడా వివరించారు. ఈ ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షల పట్ల ప్రజలు కృతజ్ఞతలను తెలియజేశారు.

పరీక్ష ఉపకరణాలు అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: మండల పరిధిలోని మోటుపరల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం రోజున ఇంటర్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు ధర్మవరం ఎన్కేసి సేవాసమితి వారు పరీక్ష ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున చేతుల మీదుగా ఈ ఉపకరణాలతోపాటు వారి ఆశీస్సులు అంద జేయడం మాకెంతో సంతోషాన్ని కలిగించిందని ఎన్ కే సి సేవాసమితి అధ్యక్షులు సత్యనారాయణ కార్యదర్శి నీలయ్య గారి కమల్నాథ్ తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలు, సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పేదలకు సేవ చేయుటలోనే సంతృప్తి ఉందని దంత వైద్యులు కే. వివేక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆది వారం పట్టణములోని బ్రాహ్మణ వీధిలో గల డాక్టర్ కుళ్లాయప్ప.. ఆశ హాస్పిటల్‌లో ఉచిత దంత వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఈ శిబిరమునకు 30 మంది దంత రోగులు రావడం జరిగిందని, వారందరికీ వైద్య చికిత్సలతో పాటు దంతముల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులకు కూడా ఉచిత దంత ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహిసున్నామని, పేదవారికి కూడా ఉచితంగా పళ్ళు తీయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమావలి పాటించాలి

విశాలాంధ్ర-కదిరి: నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు,ప్రముఖ ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ నటరాజ్ తెలిపారు. కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు, కొండం నాయన పాలెం తదితర గ్రామాలనుంచి ఓటు వేసేందుకు వచ్చే ఉపాధ్యాయులు, పట్టభద్రులు మూర్తి పల్లి సమీపంలోని స్మశాన వాటిక రహదారి గుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కోరారు

దొంగ ఓట్లను అడ్డుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలో సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరైనా పోలింగ్ బూతులలో దొంగ ఓట్లు వేయడానికి వస్తే తప్పనిసరిగా అడ్డుకోవాలని టిడిపి నాయకులు పురుషోత్తం గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ఏజెంట్లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలింగ్ బూతులలో పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఈ పోలింగ్ ఏజెంట్ల శిక్షణలో సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించి విజయవంతం అయ్యేలా కృషి చేయాలని తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకే ఏజెంట్లు పోలింగ్ బూత్ వద్దకు విధిగా హాజరు కావాలని అక్కడే పోలింగ్ అధికారితో నియామక పత్రం తీసుకొని పోలింగ్ అధికారులు నిర్వహించే మా పోలింగ్ను జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. అదేవిధంగా కొంతమంది గ్రాడ్యుయేట్ ఓటర్లను దొంగ ఓట్లుగా వేయడానికి అవకాశం కూడా ఉందని, తగు జాగ్రత్తలను వ్యవహరించి వాటిని నియంత్రించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల సంఘము పోలీస్ యంత్రాంగము తగిన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు కూడా చేసిందని, ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని వారు తెలిపారు.

కంటి చూపు ప్రసాదించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: ప్రతి ఒక్కరికి కంటి చూపును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణమూర్తి,కోశాధికారి జయసింహ ,క్యాంపు చైర్మన్ సత్రశాల ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో రోటరీ క్లబ్ ధర్మవరం- మిడి టౌన్, శంకర కంటి

ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్బు అధ్యక్షులు కృష్ణమూర్తి, కోశాధికారి జయసింహ, క్యాంపు చైర్మన్ సత్రశాల ప్రసన్న కుమార్, టీ. రత్న శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ రోటరీ క్లబ్ నేడు 360 దేశాలలో లక్షల మందికి పోలియోను నివారించిన ఘనత రోటరీ క్లబ్కే దక్కిందని తెలిపారు. ఇప్పటివరకు ధర్మవరంలో రోటరీ క్లబ్ ప్రారంభం నుంచి దాదాపు 35 వేల మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయడం మాకెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. నేటి ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరానికి 207 మంది రోగులు హాజరుకాగా 120 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. ఆర్గనైజేషన్ నరేందర్ రెడ్డి, శివయ్య, బండారు చలం, నాగభూషణ, సుదర్శన్ గుప్తా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఎం జగన్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విశాలాంధ్ర పెనుకొండ: దొంగ ఓట్లు సృష్టించి ఓటర్లను ప్రలోభ పెడుతూ సీఎం జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. పట్టణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె పార్థసారథి మరియు సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మరియు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఉమ్మడిగా పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగాన్ని రాజకీయ మేధావులను అవహస్యం చేస్తున్నాడని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని అవుతోందని ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ప్రతిపక్షాలు అంటే విలువ లేదు ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా వ్యవహరిస్తున్నాడని అతనికి ప్రజా మద్దతు లేకున్నా దొంగ ఓట్లను సృష్టించుకుని ఓటర్లను ప్రలోభ పెట్టి డబ్బు పెట్టి ఓట్లు కొనుగోలు చేసి ఎన్నికలలో గెలుస్తున్నాడని వీటి వలన ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోతుందని కావున సోమవారం జరిగే పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు కత్తి నరసింహారెడ్డి బలపరచాలని అలాగే రెండవ ప్రాధాన్యత ఓటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి వేయాలని ప్రతిపక్షాలన్నీ కలిసి అధికార పక్షాన్ని ఓడించడానికి పరస్పరం అంగీకారం కుదుర్చుకున్నామని కావున తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి రెండవ ప్రాధాన్యత తప్పక వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయుల పట్ల నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్నటువంటి తీరును బాధాకరంగా ఉందని ఉద్యోగులను మరియు నిరుద్యోగులను మభ్యపెట్టి పోయిన ఎన్నికలలో గెలిచాడని ఇక అటువంటి పరిస్థితి రాబోదని ముఖ్యమంత్రి అయితే నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని నమ్మ పలికి వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి వారికి ఐదు వేల రూపాయలు వేతనంగా ఇస్తుండడం బాధాకరమని పట్టభద్రులకు 5000 రూపాయల ఉద్యోగాలు ఏమాత్రం సరిపోదని తన పబ్బం గడపడానికి నాన్న తంటా లు పడుతున్నాడని రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల జరిగే ప్రాంతాలలో అనేక దొంగ ఓట్లను సృష్టించుకుని డిగ్రీ పూర్తి కాని వారి పేర్ల మీద కూడా ఓట్లను సృష్టించుకుని ఆఖరికి దొంగ ఉపాధ్యాయులను సృష్టించుకుని ఓట్లు నమోదు చేయించుకున్నందున వీటన్నింటినీ లిస్టు తీసి ఎన్నికల కమిషన్ కి పంపించామని సోమవారం జరిగే ఎన్నికలలో దొంగ ఓట్లు వచ్చిన యెడల అలాగే డిగ్రీ పూర్తి కాని వారు ఓటు వేయడానికి వచ్చిన వారిని పోలీసులకు పట్టించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారని ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసి సిపిఎస్ రద్దు మరియు డిఏలు పెంపు ఉద్యోగులను మభ్యపెట్టి ఓట్లను కొల్లగొట్టి నేడు అమలు కానీ వాగ్దానాలు ఇచ్చానని తెలుపుతున్నాడు అలాగే విశాఖ సమీట్లో పరిశ్రమల ఒప్పందం పెట్టుబడుదారిలో ఒప్పందములలో ముఖ్యమంత్రిని చూసి ఎవరు పెట్టబడే పెట్టడానికి ముందుకు రావడంలేదని ఉన్న పరిశ్రమలై రాష్ట్రం దాటి వెళ్లిపోతున్నాయని నిరుద్యోగ యువతకు వేరే రాష్ట్రాలకు వెళ్ళవలసిన పరిస్థితి వేరపడిందని విశాఖలో చెప్పిన విధంగా పెట్టుబడిదారులు ముందుకు వచ్చి పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగి యువతకు ఉపాధి కల్పించిన ఎడల స్వాగతిస్తామని ఎన్నికలు సంవత్సరం ఉన్నందున మరల నిరుద్యోగ యువతను మోసం చేయడానికి ఇలాంటి కుట్రలు కుతంత్రాలు చేయడంలో జగన్మోహన్ రెడ్డి అన్ని ఎన్నికలలో డబ్బు పంపిణీ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడం చేస్తున్నాడని కావున మేధావులారా పట్టభద్రులారా ఉపాధ్యాయులారా ఇప్పుడునైనా మేలుకోకపోతే ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయి రాష్ట్రము అధోగతి పాలవుతుందని ప్రపంచ దేశాలలో వెనిజులా శ్రీలంక పాకిస్తాన్ ఇతర దేశాలతో మన రాష్ట్రము దివాలా తీయడానికి సిద్ధంగా ఉందని సంపద సృష్టించడం చేతగాని ముఖ్యమంత్రిని ఎన్నుకోవడం మంచిది కాదని ఆయన పార్టీకి మద్దతు తెలపడం మంచిది కాదని కావున తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత వేస్తూ పిడిఎఫ్ అభ్యర్థులు నాగరాజుకు కత్తి నరసింహారెడ్డి కి రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని అలాగే పిడిఎఫ్ అభ్యర్థులకు కూడా మా సహకారం ఉంటుందని పార్టీ అధిష్టానం మేరకు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల కూడదనే ఉద్దేశంతో పరస్పరం అంగీకారంతో మొదటి ఓటు రెండో వార్డు వేసుకోవడానికి ఒక అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు సిపిఎం డివిజన్ కార్యదర్శి హరి రమేష్ సిపిఐ నాయకులు మల్లికార్జున నరసింహ వెంకటేశులు వెంకట్రాముడు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం : పట్టణంలోని ఐఎంఏ హాలులో ఆదివారం ప్రజాసంఘాల నాయకుల సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ రామకృష్ణ హాజరైనారు. వారు మాట్లాడుతూ, పిడిఎఫ్ అభ్యర్థులను బలపరిచి వారికి ఓటు వేయాలని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తున్నదని, పట్టుభద్రులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఇప్పుడు విచ్చలవిడిగా ఈఎన్నికలలో ఓటర్లకు డబ్బులు ఇవ్వడానికి పోటీ పడుతున్నదని, విజ్ఞత గల ఉపాధ్యాయులు, పట్టుబద్రులు దీన్ని తిప్పి కొట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దొంగ ఓట్లను విపరీతంగా చేర్చి దొంగ దారిలో గెలవాలనే ప్రయత్నం చేస్తున్నదని, తిరుపతిలో ఒకే ఇంట్లో 18 ఓట్లు ఎలా బయటపడ్డాయని, 15 సంవత్సరాలుగా ఆఇంట్లో ఓకే ఆవిడ ఉంటున్నదని, ఎమ్మెల్సీ ఎన్నికల పుణ్యమా అంటూ చదువు లేని వారు కూడా పట్టుభద్రులు అయ్యారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ ప్రైవేట్ స్కూల్ టీచర్లకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా, ఈ ఎన్నికలలో ఒక్కో ఓటు 5000 రూపాయలతో వారి ఓటును కొనుక్కోవాలని ప్రయత్నం చేస్తున్నదని, వారికి ఇవ్వాల్సింది 5000 కాదు రెగ్యులర్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఎస్టియు రాష్ట్ర నాయకుడు తిప్పన్న, సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి శివప్ప , ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిల్లుకుల్లాయప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, సిపిఐ పట్టణ సహ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు కృష్ణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, పట్టణ నాయకులు ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, నరసింహులు, ఏఐటియుసి మహిళా నాయకురాలు సంపూర్ణమ్మ, సునీత, దేవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

గజ వాహనం పై ఖాద్రీశుడు

విశాలాంధ్ర-కదిరి: దేశంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతాయి.తొలుత వారికీ యాగశాల మహా నివేదన, మహా నైవేద్యం మంగళ హారతి ఇచ్చిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు, పార్థసారథి ఆచార్యులు, పాలక మండలి చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ ఈఓ పట్టెం గురు ప్రసాద్ శ్రీవారిని గజ వాహనం పై ఆశీనులుకావించారు.విశేష అలంకరణ మధ్య శ్రీవారు తిరుమాడ వీధులలో మేళ తాళాల మధ్య ఊరేగుతూ భక్తులకు దర్శనము ఇచ్చారు.ఉభయదా రులుగా పబ్బి శెట్టి వెంకట రామయ్య శెట్టి లక్ష్మీ నరసప్ప కుటుంభ సభ్యులు వ్యవహరించారు.ఈ కార్యక్రమం లోఆలయ కార్య నిర్వహణ

అధికారి పట్టెం గురు ప్రసాద్, చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.ఉత్సవ కార్యక్రమంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా డిఎస్పి భవ్య కిషోర్ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసారు.

నేడే బ్రహ్మ రథోత్సవం

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు బ్రహ్మ రథోత్సవం (తేరు) ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. ఇప్పటికే బ్రహ్మరథోత్సవాన్ని కనులారా వీక్షించడానికి పొరుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు కదిరికి చేరుకొన్నారు. ఎటువంటి అవాంఛనియాసంఘటలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

భూతప్పల ఉత్సవం...భక్తి పరవశం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో వెలిసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం భూతప్పల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి ఆలయానికి ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. ఆదివారం ఉదయం మారుతి కాలనీ సమీపంలోని ముత్తరాయ స్వామి ఆలయంలో భూతప్పలు ప్రత్యేక పూజలు చేసుకుని మేళ తాళాలతో పాదాల బండ వద్ద

నుంచి నృత్యం చేసుకుంటూ బయలుదేరారు. అంతకుముందే భక్తులు మడి స్నానాలు ఆచరించి తడి దుస్తులతోనే భూతప్పల కాలాస్పర్శ కోసం వారు వచ్చే మార్గంలో కిలోమీటర్ల మేర బోర్లా పడుకున్నారు. వారి మీదుగా భూతప్పలు కాలు మోపుతూ ముందుకు కదిలారు. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలిక తమ సమస్యలు సంతాన భాగ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకున్న భూతప్పులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆంజనేయుని ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద బొరుగులు రాసిలో బొరుగులు భుజించారు. తర్వాత లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపన వెలసిన భూతప్పల ఆలయం వద్దకు చేరుకొని ఆలయంలో కూర్చోబెట్టారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు సర్పంచ్ రామలక్ష్మమ్మ తనయుడు ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు నీడ విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించారు. అదేవిధంగా వైకాపా సోషల్ మీడియా కో కన్వీనర్ హుణసేకుంట ఆనంద్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ఉన్నందున, ఎన్నికల కేంద్రాలను ఆదివారం కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో

ఏర్పాటుచేసిన ఎన్నికల కేంద్రాల గదులను వారు పరిశీలించారు. ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీటి వ్యవస్థ, విద్యుత్ వ్యవస్థ తదితర మౌలిక వసతులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించే విధంగా అధికారులు, సిబ్బంది శ్రద్ధతో, బాధ్యతతో, విధులను నిర్వర్తించాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల దేనని వారు గుర్తు చేశారు. నియోజకవర్గంలో డిగ్రీ ఓటర్లకు తాడిమర్రిలో జడ్పీ హైస్కూల్, ముదిగుబ్బలో జడ్పీ హైస్కూల్ లో రెండు కేంద్రాలు, బత్తలపల్లి లో జడ్పీ హైస్కూల్ లో ఒకటి, అదేవిధంగా ధర్మవరం లో జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో నాలుగు కేంద్రాలు, నెహ్రూ నగర్ మున్సిపల్ యు పి స్కూల్లో రెండు కేంద్రాలు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. మొత్తం మహిళలు, పురుషులు ఓటర్లుగా 9,560 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల కు ఓటు వేసేందుకు తాడిమర్రిలో జడ్పీ హైస్కూల్ ముదిగుబ్బలో జడ్పీ బాలికల హైస్కూల్, బత్తలపల్లి లో జడ్పీ బాలుర హై స్కూల్, ధర్మవరంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, పురుషులు 453 మంది, మహిళలు 201 మంది వెరసి 654 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: వైసీపీ 12 సంవత్సరాలకు పూర్తిచేసుకుని 13 సంవత్సరాలు అడుగు పెడుతున్న సందర్భంగా గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైఎస్ఆర్సిపి శ్రేణులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, నాగే నాయక్, మేదర శంకర, సచివాలయం మండల కన్వీనర్ రంగారెడ్డి, సుబ్బారెడ్డి, మల్లికార్జున రెడ్డి,నారాయణ రెడ్డి, తులసి కుమార్, వీరనారాయణరెడ్డి, సత్యనారాయణ, మిక్చర్ కృష్ణారెడ్డి, సాయి, శ్యాంసుందర్ రెడ్డి తో పాటు తదితత వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ: నియోజకవర్గ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ కార్యాలయంలో ఆదివారం వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, పార్టీ జెండాను ఆవిష్కరించి, 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసారు ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను

తట్టుకొని పార్టీని విజయవంతంగా నడిపిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే ఎంతోమందికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ పదవుల నుంచి బడుగు బలహీన వర్గాల మైనార్టీ వర్గాలను ఆదరించిన పార్టీగా గుర్తింపు తెచ్చుకున్నదని ఆయన తెలిపారుఅనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు మరియు బ్రెడ్ పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ పట్టణ మరియు మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయంలో 5 రూపాయలకే 29 వరోజు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్‌ను పరిశీలించి భోజనాన్ని రుచిచూసిన సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వేమయ్యా యాదవ్ సిపిఐ నాయకులు ఆదివారం పిడిఎఫ్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం, పోలింగ్ బూత్ ఏజెంట్లు గురించి చర్చించడానికి రావడం జరిగింది, సవితమ్మతో కలిసి పిడిఎఫ్ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓటు వేయించాల్సిందిగా తెలిపారు, మాజీ జడ్పీటీసీ వెంకటరమణ, మణికంఠ సానిపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కభజనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుట్లూరు: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఐలమ్మ కాలనీ నందు నేడు జరగబోయే గజ్జల పూజ కార్యక్రమం జయప్రదం చేయాలని వ్యవస్థ అధ్యక్షుడు అమ్మలదిన్నె కుల్లాయప్ప గురువు మల్లికార్జున కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జండా కట్టెను పాతి భజన పనులు ప్రారంభించడం జరిగిందని కావున ప్రజలు అందరూ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య, చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ,చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా నాయకులు నాగరాజు, భూషణ,భజన సంఘం కమిటీ మెంబర్లు మరియు నగర నాయకులు కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.